తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
11 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# పోలీసులు అధికారుల పహారాలో యూరియా పంపిణీ



**ఆత్మకూర్ ఎస్.. (జనంసాక్షి):**
మండల పరిధిలోని నెమ్మికల్ మనగ్రోమోర్, ఏపూర్ శ్రీ సాయి ఫర్టిలైజర్ షాపు ఆత్మకూర్ కేంద్రం లో బుధవారం పోలీసులు వ్యవసాయ సిబ్బంది పహారాలో యూరియా పంపిణీ చేశారు.ఆత్మకూరు మండలానికి 75 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది
ఆత్మకూర్ పిఎసిఎస్ కు 20 టన్నులు,(444బస్తాలు) ఏపూర్ శ్రీ సాయి ఫర్టిలైజర్ షాప్ కు 25 టన్నులు, (566బస్తాలు) ,నెమ్మికల్లు మన గ్రోమోర్ కు 30 టన్నులు, (666బస్తాలు) వచ్చింది. తెల్లవారక ముందే రైతులు క్యూ లైన్ కోసం రైతు పాస్ బుక్కులు కవర్లు చెప్పులు వరుసలో పెట్టి యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. నెమ్మికల్లు లో సుమారు 400 ఫీట్ల వరకు క్యూ లైన్ లో తమ వస్తువులు ఉంచారు. రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేశారు. మన గ్రో మోర్ సిబ్బంది యూరియాతోపాటు పురుగుమందుల డబ్బాలను అంటగట్టే ప్రయత్నం చేయగా రైతులు అధికారులు వ్యతిరేకించడంతో విరమించుకున్నట్లు రైతుల ఆరోపించారు. ఏపూర్ లో కొద్దిసేపు పంపిణీ సమయం లో తోపులాట జరిగినప్పటికీ పోలీసుల ప్రమేయంతో క్యూ లైన్ లో ఉండి రైతులు యూరియా ను తీసుకెళ్లారు. యూరియా పంపిణీ లో జరిగిన సమస్యలపై మండల వ్యవసాయ అధికారి దివ్య ను జిల్లా కలెక్టర్ మంగళవారం సస్పెండ్ చేయడంతో బుధవారం పంపిణీ పోలీసులకు వ్యవసాయ ఏఈఓ లకు ప్రాణ సంకటంగా మారింది.



# మరణానంతరం కూడా ఉపయోగపడటం గొప్ప విషయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జీవించి ఉన్న కాలంలోనే కాకుండా మరణా నంతరం కూడా సమాజానికి ఉపయోగ పడటం అనేది చాలా గొప్ప విషయమని, ప్రతివారు అభినందించే పరిణామమని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది డాక్టర్ బంటు కృష్ణ మాతృ మూర్తి బంటు బుచ్చమ్మ ఇటీవల మం ృణించారు. బుధవారం బంటు కృష్ణ స్వగృహంలో కృష్ణతోపాటు ఆయన కుటుం బాన్ని పరామర్శించారు.బంటు బుచ్చమ్మ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలక్రమంలో మానవుని మనస్తత్వంలో వస్తున్న మార్పుల ప్రకారం అనేకమంది ఇటీవల తమ కుటుంబ సభ్యులు మరణిస్తే మెడికల్ కళాశాలలకు ఇవ్వడం హర్షణీయం అన్నారు. బంటు బుచ్చమ్మకు చదువు లేకపోయినప్పటికీ ముందుచూపుతో, ఒక ప్రగతికరమైన ఆలోచనతో తన కుటుంబ సభ్యులకు చెప్పి వైద్య విద్యార్థుల పరిశోధనలకు తన భౌతిక కాయాన్ని అందించేలా చేయడం సమాజంలో మార్పుకు సంకేతం అన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలలో పరిశోధన కోసం మృతదేహాల కొరత ఉందని, మానవత్వంతో, చైతన్య స్ఫూర్తితో, ప్రగతికరమైన భావాలతో ఆలోచించేవారు మెడికల్ కళాశాలలకు మృతదేహాలు అందించి మరణానంతరం కూడా తమ శరీరం ఉపయోగపడాలనుకోవటం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. తాను, తన భర్త సైదులు చదువుకోకపోయినప్పటికీ తమ కుమారున్ని డాక్టరేట్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించేలా చదివించడం వారి కష్టానికి సార్థకత లభించింది అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగమంతుల గట్టు మాజీ చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అనంతుల విజయ్, దేశోజు నాని, పర్వతం భరత్, మహంకాళి శివ, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**రూ. 67 లక్షల 7 వేల 772 విలువ గల చెక్కుల పంపిణీ..**

**మణుగూరు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం పంపిణీ చేశారు. మణుగూరు మండలానికి చెందిన 67 మంది కి రూ. 67 లక్షల 7 వేల 772 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటునిస్తుంది. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ ఆర్ ఐ గోపి, డి టి రామారావు, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షుడు శివ సైదులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# పీజీ ఎంట్రెన్స్ పరీక్షలో సత్తా చాటిన వందన

మద్దిగూడ, సెప్టెంబర్ 10 ( జనంసాక్షి)



పీజీ ఎంట్రెన్స్ పరీక్షలో సత్తా చాటిన వందన. రాష్ట్రం ప్రభుత్వం గత నెలలో నిర్వహించిన పీజీ ఎంట్రన్స్ పరీక్షలు సోమవారం విడుదలైన పీజీ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన ఎన్జీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగంలో గుండెపూరి వందన విద్యార్థి (31 వ) ర్యాంకుతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన వందనను పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్తులు,పలువురు అభినందించారు.పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన తమ కూతురు వందన పట్ల తల్లిదండ్రులు గుండెపూరి శంకర్,అలివేలు సంతోషం వ్యక్తం చేశారు.



# భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడిన వీర వనిత

**చాకలి ఐలమ : ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని

మిగతా 2లో

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## తహసిల్దార్

**మణుగూరు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ పేర్కొన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .ఇందిరమ్మ ఇళ్ళకు ఉచిత ఇసుక రవాణా చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పంచాయతీ సెక్రటరీ ఇచ్చిన ఇసుక కూపన్ల ద్వారా రవాణా చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే అధిక వసూళ్లకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ట్రాక్టర్ యజమానులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడిన వీర వనిత

### చాకలి ఐలమ : ఎమ్మెల్యే జారె

సంపాదించిన గొప్ప ఉద్యమకారిణి అని అన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె న్యాయం కోసం భూస్వాముల అన్యాయానికి ఎదురు నిలబడి రైతాంగానికి ధైర్యం నూరిపోసిన మహిళగా చరిత్రలో నిలిచారన్నారు. తనంతట తాను కూలి పని చేస్తూనే పేద కుటుంబాల బాధలు తనవిగా భావించి అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన త్యాగం, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. భూస్వాముల అణచివేతకు లోనుకాకుండా సాధారణ మహిళ కూడా సమాజంలో మార్పు తీసుకురాగలదని తన జీవితంతో నిరూపించారరు. చాకలి ఐలమ్మ పోరాటం వలనే గ్రామీణ ప్రజలకు భూమిపై హక్కులు దక్కాయని అణగారిన వర్గాలకు గౌరవం లభించిందని మహిళల శక్తి ఏ స్థాయిలో మార్పు తీసుకురాగలదో ఆమె చూపిన మార్గమే నేటికీ మనందరికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేటి యువత మహిళలు ఐలమ్మ జీవితం వారి సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా

## బయ్యారపు శ్రీదేవి

హుజూర్ నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా హుజూర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న బయ్యారపు శ్రీదేవి ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, డీఈవో అశోక్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో ఆమెకు ఈ వార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఇంగ్లీష్ పట్ల అభిరుచిని పెంచుతూ వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తారని తెలిపారు.

# రెండు లారీలు ఢీ

### క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్



**అశ్వారావుపేట గ్రామీణం,సెప్టెంబర్ 10, (జనంసాక్షి):**
రెండు లారీలు ఢీకొనడంతో ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డ ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పెద్ద అంబర్‌పేటకు చెందిన డ్రైవర్ తిరుమలరెడ్డి హైదరాబాద్ నుంచి ఇనుప స్తంభాల ఏర్పాటు చేసే సామగ్రిని లారీలో కాకినాడకు తీసుకువెళ్తున్నారు. పట్నాకు చెందిన డ్రైవర్ రాజ్‌కుమార్ లారీలోని నిత్యావసర సరకులను రాజమండ్రిలో దించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్నారు. ఈ రెండు లారీలు అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో క్యాబిన్లు నుజ్జునుజ్జయ్యాయి. పట్నాకు చెందిన డ్రైవర్ లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి నరకం అనుభవించాడు. నారంవారిగూడెం గ్రామస్థులు గంట సమయం శ్రమించి బయటకు తీశారు. ఇతని రెండు కాళ్లు విరిగిపోగా, తిరుమలరెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. బాధితులను అశ్వారావుపేట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. లారీలోని ఇనుప సామగ్రి రోడ్డుపై పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి సుమారు 8 కిలోమీటర్ల వాహనాలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట సీఐ నాగరాజు, శిక్షణ ఎస్సై అఖిల వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు.



## గాంధీనగర్ లో గణపతి మండలంలో

## మహా అన్నదాన కార్యక్రమం

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్‌మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ ఐదవ వార్డులో గణేష్ మండపంలో భక్తులకు బుధవారం మహాన్నదానం నిర్వహించారు. భక్తుల పూజలందుకున్న గణనాధుడి ఊరేగింపు నేపథ్యంలో ఉత్సవకమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ బాధ్యులు కేసుపాక వెంకటేశ్వర్లు, కొత్తపల్లి విజయ్, శివ, పద్మ, దుర్గ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సాయిసాహితీ, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ హై స్కూల్ లో ఉపాధ్యాయులకు సన్మానం

**మణుగూరు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**



విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సన్మానించుకోవటం మనందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు అన్నారు. బుధవారం ఎక్సలెంట్ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా కమిషనర్ ప్రసాద్, సామాజిక కార్యకర్త కర్నే రవి పాల్గొని మాట్లాడారు... సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులేనన్నారు. సర్వేపల్లి రాదాకృష్ణన్ లాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని తమ వృత్తిలో మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేయాలన్నారు. మార్కులే కొలమానం కాకుండా జ్ఞాన సంపదను పెంచుకోవాలన్నారు. పుస్తక పఠనం తోనే జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుందన్నారు. గతంలో కంటే ఇప్పుడు బోధన పద్ధతిలో మార్పులొచ్చాయి. విద్యార్థులకు తేలికగా అర్థమయ్యేలా బోధించడం వల్ల భట్టి పట్టే విధానం తగ్గుతుందన్నారు. ఈ కాలంలో పుస్తకాల బరువుతో పాటు విద్యార్థుల మెదడు ఒత్తిడితో బరువెక్కుతుంది. సాంకేతికతను ఉపయోగిస్తూ విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యూసఫ్, ఖాదర్, యాకూబ్ ,టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్దు అదుపు లేకుండా ఇసుక రవాణా



**అశ్వారావుపేట సెప్టెంబర్ 10,(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో అక్రమముగా ఇసుక రవాణా అద్దు అదుపు లేకుండా జరుగుతుంది ప్రతి రోజు నిరంతరం ఇలానే రవాణా కొనసాగుతున్నాయి. అయిన సరే పట్టించుకునే నాథుడే లేడు . అనుమతులు ఒకచోట లోడింగ్ ఒకచోట చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అనే దొంగ ఫ్లెక్సీలు అప్పటికప్పుడు తగిలిస్తూ అక్రమంగా తరలిస్తున్నారు. రోజుకు 50 నుండి 70 వరకు ట్రాక్టర్ల తో రవాణా చేస్తున్నారు కొన్ని అనుమతులతో కొన్ని అనుమతులు లేకుండా వాగుల నుండి కాలవల నుండి ట్రాక్టర్ యజమానులు వారి ఇస్తానుసారం విచ్చలవిడిగా తొలేస్తున్నారు. అధికారులు మాత్రం ఏమి తెలియనట్టు పట్టించుకోకుండా వదిలెయ్యడం జరుగుతుంది. ఈరోజు అక్రమముగా ఇసుక తరలిస్తూన్నరనె సమాచారం అందుకున్న పోలీసులు 5 ట్రాక్టర్ లను గండ్లగూడెం సమీంలోని ఇసుక రాంపు నుండి తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని స్థానిక తహసీల్దార్ కి అప్పగించడం జరిగింది.



## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళాలోకం ముందడుగు వేయాలి

**వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ ,ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి పాదూరి గోవర్ధన**

**వేములపల్లి సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
తెలంగాణలో దోపిడి వ్యవస్థ ను దొరల పెత్తనాన్ని ఎదిరించి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం మహిళలు ముందడుగు వేయాలని వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి పాదూరు గోవర్ధన- శశిధర్ రెడ్డి అన్నారు.బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వీరతెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్ల పై పోరాటం జరిపి దొరలకు వ్యతిరేకంగా నిలబడి తన భూమిని తాను రక్షించుకుంటూ ఎంతోమంది పేదలకు భూమి పంచి ఇచ్చిన ఘనత చాకలి ఐలమ్మ కి దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్,రైతు జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి,సిఐటియు మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్డగాని సైదులు, పెంటమళ్ల సుకన్య, పుట్ట రేనయ్య , పుట్టల సైదులు, పొదిల వెంకన్న, వీరయ్య, వెంకటేశ్వర్లు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయుత



**మునుగోడు సెప్టెంబర్ 10(జనం సాక్షి):**
మునుగోడు మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు రావిరాల శ్రీను గత కొంత కాలంగా ఆనారోగ్య కారణాల వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందారనే వార్త తెలుసుకుని శ్రీను కుటుంబ సభ్యులకు యాభై కేజీల బియ్యాన్ని అందజేసిన తోటి స్నేహితులు,తదనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దుబ్బ పురుషోత్తం,కంచర్ల సందీప్ పందుల నర్సింహా,పందుల సుధాకర్,మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని గుర్రంపోడ్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## డాక్టర్ రాములు నాయక్ సంతాప సభలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డాక్టర్ రాములు నాయక్ సంతాప సభను దేవరకొండ పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రముఖులందరూ, వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు,పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖులు వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న వైద్యులు,వైద్య రంగంలో ఎందరికో ప్రాణం పోసిన వైద్యదాత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు.డాక్టర్ రాములు నాయక్ ఉన్న సమయంలో పేదలకు ఎంతో అండగా ఉన్నారని, బడుగు బలహీన వర్గాల ప్రజల వైద్యానికి నిత్యం తపించే వారాని కొనియాడారు. ఆయన మరణం పేద ప్రజలకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఐ ఎం ఏ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేనుధర్ రెడ్డి, వైద్యులు, కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **దేవరకొండ ,జనంసాక్షి**

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని అందించాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్**



**మాడ్గులపల్లి సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
రాష్ట్రంలో,దేశంలో నిరుద్యోగవిద్యా రంగ సమస్యలపై భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాల లో యువకులు భాగస్వాములు కావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనం మండల సిపిఎం కార్యాలయంలో పుల్లెంల శ్రీకర్ అధ్యక్షతన నిర్వహించిన డివైఎఫ్ఐ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసిఅర్హులైన నిరుద్యోగులందరికీ ప్రతినెలా నిరుద్యోగ భృతి అందించాలని ఉపాధి కల్పన చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ యాప్ లను నిర్మూలించాలని యువకులను చైతన్యవంతం చేసేందుకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రలు,రక్త దాన శిబిరాలు,మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం డివైఎఫ్ఐ చేపట్టే కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలన్నారు.భగత్ సింగ్ , చేగువేరా లు కలలుగన్నసమసమాజ స్థాపన , స్వేచ్ఛ సమానత్వం ప్రజా స్వామ్యంకొరకు డివైఎఫ్ఐఅహోర్నిశలు కృషి చేస్తున్నదన్నారు .

### డివైఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నిక

అఖిలభారత ప్రజాతంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ మాడ్గులపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవం గా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గా కొడదాల రాంబాబు,ఎలిజాల రమేష్ లను ఎన్నుకున్నారు.మండలఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులుగా గోపి,వెంకన్న,సతీష్ రెడ్డి, లెనిన్ , సాయి , తండు రాజు ,బంటు రాజు లను ఎన్నుకున్నారు.ఈమహాసభలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామి, గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ ను విజయవంతం చేయాలి

ఆత్మకూర్ ఎస్..
ఈనెల 12న జరిగే నియోజకవర్గస్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ ను విజయవంతం చేయాలని ఎంఈఓ ధారాసింగ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ZPHS పాఠశాల ఆవరణంలో జరిగిన వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం తో మాట్లాడారూ .అండర్ 17 మరియు 14 ఏండ్ల బాలబాలికల సూర్యాపేట నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ ని కీర్తిశేషులు వ్రతం సరోజనమ్మ రోషి రెడ్డిల జ్ఞాపకార్థం వారి కుమారుడు pacsచైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి సహకారంతో ఆత్మకూర్ ఎస్ లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. 12 వ తారీఖున శుక్రవారం ఆత్మకూర్ -S, చివ్వేంల, పెనపహాడ & సూర్యాపేట మండలాల కబడ్డీ క్రీడాకారులు ఇందులో పాల్గొంటారని తెలియజేశారు. ఆయా మండలాల విద్యార్థులు శు క్రవారం ఉదయం 9.30 ని. లకు క్రీడా ప్రాంగణంలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు K. శ్రావణకుమార్ SGF ఆర్గనైజింగ్ కార్యదర్శి రవి, k. మల్లారెడ్డి, చౌదర్ రెడ్డి, PD లు B.లింగయ్య, సైదులు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ స్లాబ్ ల సవరణ హర్షనీయం

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్**



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** జీఎస్టీ స్లాబులను సవరించినందుకు గాను భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలో పన్నుల వ్యవస్థ అస్త వ్యస్తంగా ఉండడం వలన పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువ పన్నులను చెల్లించేవారు. కొంతమంది అక్రమార్కులు ఈ పన్నుల వ్యవస్థలోని లొసుగులను ఉపయోగించుకొని పన్నులు కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేవారు. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పన్నుల వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి జీఎస్టీ రూపంలో కొత్త పన్నుల వ్యవస్థను తీసుకురావడం జరిగింది. దీనివలన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చాలా కలిసి వచ్చింది. అదేవిధంగా పన్నులు కట్టేవారు కూడా ఈ వ్యవస్థలో పన్నులు కట్టడం ద్వారా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా మెరుగుపడింది. దీనిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గతంలో ఉన్న నాలుగు రకాల స్లాబులను సవరించి, రెండు రకాల స్లాబులను ప్రస్తుతం తీసుకురావడం జరిగింది. దీనిలో పేద, మధ్య తరగతి కుటుంబాలతో పాటు చిన్నచిన్న వ్యాపారస్తులకు కూడా గణనీయమైనటువంటి లాభం చేకూరు తుంది. దీని ద్వారా మనం ఉపయోగిం చేటువంటి నిత్యావసర వస్తువులు, రైతాం గానికి అవసరమైనటువంటి పనిముట్లు ఇవన్నీ కూడా చాలా వరకు ధరలు తగ్గే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కార్యదర్శి చుక్క హరీష్, కంటు నాగరాజు, బలవంత్ సింగ్, రంగనాథ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా ధీరత్వాన్ని ప్రతీక చాకలి ఐలమ్మ వర్ధంతి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి

**భువనగిరి, సెప్టెంబర్ 10(జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులుఅర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యతిరేకంగా తిరుగు బాటు చేసిన వీర వనిత ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను తెలంగాణ ప్రజలు మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డి ఎల్గొ ఆన్స్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ,జిల్లా ఉపాధ్యక్షులు , జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ రజక నాయకులు రత్నపురం బలరాం, గజారాజు కాశినాథ్ , రేణుక తేజ, ఆంబోజు ఆంజనేయ లు , కొత్తపల్లి బాలకిషన్, శేఖర్, మరియు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటితరం వారికి ఆదర్శం

### మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**

తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన తెగువ పోరాట స్ఫూర్తి నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని మాజీ ఎంపీపీ, రాష్ట్ర రజక సంఘం నాయకులు గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఇందిరా చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



## జిల్లా అదనపు కలెక్టర్ గా కొలనుపాక సీతారామారావు



**సూర్యాపేట ప్రతినిధి( జనంసాక్షి):**

నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె.సీతారామారావును బదిలీ చేస్తూ సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 377 ను విడుదల చేస్తూ సూర్యాపేట జిల్లాలో ఖాళీగా ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ పోస్టులో కె.సీతారామారావును బదిలీపై నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీతారామారావు నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ (ఐ అండ్ క్యాడ్)గా విధులు నిర్వహిస్తున్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిన్న బాబుకు సన్మానం

**రామన్నపేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**

రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జె. చిన్న బాబు రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ వృత్తిపట్ల నిబద్ధత కలిగిన చినబాబుకు పురస్కారం రావడం ఎంతో సంతోషమని, ఇలాంటి పురస్కారాలే వృత్తికి మరింత వన్నెతెస్తాయని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వెంకటేశ్వర్‌రావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ చెనగోని వెంకట్ గౌడ్, పాలనాధికారి జి కరుణాకర్ అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ జి సునీత, డాక్టర్ డి కిషన్, డాక్టర్ పిబ్రహ్మం, డాక్టర్ ఎం రవీంద్రరావు, బాలరాజు, అమరేందర్, ఆంజనేయులు, నరేష్, శ్రీనివాస్, రవి, రాధిక,శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై

### చిన్నారులను ఆశీర్వదించిన గాలి కొండలు(రమేష్ బాబు)గౌడ్

**గుర్రంపోడు:సెప్టెంబర్ 10(జనంసాక్షి)**

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రావుల పరమేష్ గౌడ్-గౌతమి దంపతుల కుమార్తెలు మహిత,నీహారిక ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం బుధవారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు( రమేష్ బాబు) గౌడ్ హాజరై మహిత,నీహారికలను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల బిక్షం గౌడ్, రావుల శంకర్ గౌడ్,రావుల కళ్యాణ్ గౌడ్,రావుల శ్రీనివాస్ గౌడ్,వడ్డగోని శ్రీశైలం గౌడ్,వడ్డగోని రాంబాబు గౌడ్,వడ్డ గోని సైదులు గౌడ్,పందుల మల్లయ్య గౌడ్,పందుల వెంకట్ గౌడ్,సముద్రాల దైవాదీనం తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తీ

**భువనగిరి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**

జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి జిల్లా పంచాయతీ సిబ్బంది జిల్లా విద్యాశాఖ సిబ్బంది జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ గారు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖ వారు కేటాయించిన 2025-26 బడ్జెట్ ఆమోదించుట, శాఖ గ్రంథాలయం రామన్నపేట్, ఆలేరు భవనం మరమ్మత్తులు, శాఖా గ్రంథాలయం వలిగొండ నూతన భవన నిర్మాణం, గ్రంథాలయాలు డిజిటలైజేషన్ చేయించుట, జిల్లాలోని వివిధ గ్రంథాలయాలకు పెయింటింగ్ వేయించుట, జిల్లా కేంద్ర గ్రంథాలయం,జిల్లాలోని శాఖా గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించుట వంటి అంశాలకు ఆమోదం తెలిపినారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



**రామన్నపేట,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**

హైదరాబాదులో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ను రామన్నపేట మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య మండల నాయకులతో కలిసి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు. అనంతరం నకిరేకల్ నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేముల అశోక్, తూళ్ళ వీరేందర్ గౌడ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రవికుమార్ ను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వెంకన్న, చంద్రశేఖర్ రెడ్డి, తాటిపాముల శివకృష్ణ, ప్రభాకర్, శంకర్, సాయన్న, వెంకటేష్, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, జంగిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాని కలిగిస్తాయి : తహసిల్దార్ పద్మ

### మండల స్థాయిలో క్రీడా పోటీలు ప్రారంభం..



**కనగల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు స్నేహ సంబంధాలు బలపడతాయని తహసిల్దార్ పద్మ అన్నారు. బుధవారం మండలంలోని కనగల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి ,మానసిక వికాసానికి దోహదపడతాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి విద్యార్థి క్రీడ నైపుణ్యం పెంపొందించుకొని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానములో నిల్వాలని ఆకాంక్షించారు. స్నేహపూర్వకంగా ఒకరికొకరు ఆటలు ఆడాలని సూచించారు. ఓటమనే కుంగిపోకుండా విజయాన్ని లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సుమలత, ఎంఈఓ పద్మ, ఎస్. ఐ కే రాజీవ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజనా కుమారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ థామస్, ఫిజికల్ డైరెక్టర్లు నర్సిరెడ్డి, విజయ్, రాజు, సుధాకర్, సంతు, నాగులు, శేఖర్ వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

# 14వ తేదీన అనాజీపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల స్థాయి పార్టీ సభ్యుల తరగతులను జయప్రదం చేయండి



**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)**
ఈనెల 14వ తేదీన అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపు నిచ్చినారు. భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలోని పార్టీ సభ్యులతో కలిసి " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ సభ్యులకు అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా మండలంలోని పలు గ్రామాలలో పేరుకపోయినా సాగునీరు, లింకు రోడ్లు, మురికి కాలువలతో పాటు, బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, సాగునీటి కాలువలు పూర్తి చేయాలని, మూసీ జల కాలుష్యం అరికట్టి గోదావరి జలాలు అందించాలని, చిన్నేరు వాగు పైన, నాగిరెడ్డిపల్లి జాతీయ రహదారి పైన, ఇంకా వివిధ గ్రామాల్లో ఉన్న కాలువలపైన బ్రిడ్జిల నిర్మాణం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి ఈ క్లాసులలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ బోధిస్తారని ఈ క్లాసులలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ, అంజయ్య లు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్, పార్టీ మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశ్, కడారి కృష్ణ , గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్, బోల్లెపల్లి స్వామి, గంగదారి వెంకటేష్, గంగనబోయిన బాల్ నర్సింహ, చేకూరి రాజు, నానాపురం నాగయ్య, కడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# యూజీ 2 సెమిస్టర్ ఫలితాల విడుదల

**కోదాడ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
కోదాడ పట్టణంలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలరెగ్యులర్ యూజీ సెమిస్టర్-2 ఫలితాలు బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీపరీక్షలనియంత్రణ అధికారి డాక్టర్ఉపేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి లు సంయుక్తంగా విడుద ల చేశారు. యూజీ సెమిస్టర్ 2 ఫలి తాల్లో కళాశాల విద్యా ర్థులు బీఎస్సీ లో 60 శాతం, బీకాం కంప్యూటర్స్ లో 58.34 శాతం, బిఏ లో 57.5 శాతం ఉత్తీర్ణత సాధించారనితెలిపారు. మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్ష లో బీఎస్సీ లో 95.65 శాతం, బీకాం కంప్యూ టర్స్ లో 84 శాతం, బిఏ లో 85 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల పరీక్షల విభాగం నియంత్రణ అధికారి డాక్టర్ బి సైదిరెడ్డి, కెమిస్ట్రీ అధ్యా పకు డు నాగిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



# బంటు కృష్ణను పరామర్శించిన నాయకులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఇండియన్ జర్నలిస్ట్ ఇండియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు మాతృమూర్తి బంటు బుచ్చమ్మ ఈ నెల 3న మరణించారు.బుధవారం బంటు బుచ్చమ్మ చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిచారు.అనంతరం బంటు కృష్ణను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.బంటు కృష్ణను పరామర్శించిన వారిలో సీనియర్ డాక్టర్ రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి మధు, బావ్ సింగ్, నాని మొబైల్స్ అధినేత దేశోజు రవీంద్ర చారి, మహంకాళి శివ, పర్వతం భరత్, అన్నారం పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

# కక్కిరేణిలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**రామన్నపేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):**
మండలంలోని కక్కిరేణి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు రజక సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా ఎదురునిలిచి పోరాడిన ధీర వనిత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పొన్న ఉప్పలయ్య, రజక సొసైటీ అధ్యక్షులు నడిగోటి పాండు, గుండపురి యాదయ్య, నడిగోటి రమేష్, బాసాని స్వామి, బాసాని సతీష్, నర్సింహా, నడిగోటి మారయ్య, నడిగోటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతి కార్యదర్శి బాదే చంద్రశేఖర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కన్నెబోయిన బలరాం, వేముల సైదులు,పిట్ట రాంరెడ్డి, కన్నెబోయిన యాదయ్య తదితరులు చాకలి ఐలమ్మకు నివాళు లర్పించారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో వృత్తిదారులు ఉద్యమించాలి

## రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్



**భువనగిరి, సెప్టెంబర్ 10(జనంసాక్షి)**
చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పెంపొదించుకొని రజకుల హక్కుల కోసం, వృత్తిదారుల సమస్యలపై ఉద్యమించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ వృత్తిదారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి మండల కేంద్రం, బస్వాపురం ,హనుమాపురం, చందుపట్ల పలు కేంద్రాల్లో సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధరైతంగా పోరాటానికి పునాదులు వేసింది చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.అగ్రకులాల స్త్రీలు, దొరసానిలు తమను కూడా దొర అని ఉత్పత్తి కులాల చేత పిలిపించుకునే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారని అన్నారు. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారని అన్నారు.ఐలమ్మ స్ఫూర్తితో పాలక ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కొరకై భవిష్యత్తు ఉద్యమాలకు రజక వృత్తిదారులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బస్వాపురం అధ్యక్షులు ముదిగొండ జమ్మయ్య రజక వృత్తిదారుల సంఘం జిల్లా కోశాధికారి ముదిగొండ కృష్ణ ఉడుత రాఘవులు మరిపెల్లి కిష్టయ్య రాసాల కృష్ణ ముదిగొండ అంజమ్మ ముదిగొండ శేమంత, ముదిగొండ కృష్ణ, ముదిగొండ భాస్కర్ ముదిగొండ జమ్ముాలు, ముదిగొండ బాలకృష్ణ మరిపెల్లి రాములు,ముదిగొండ మహేష్, బొజ్జ అంజయ్య,ముదిగొండ భాను తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం

## చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు



**భువనగిరి, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ఆధ్వర్యంలోసాధారణ సమావేశం జరిగింది.. ఈ సమావేశం లో ముఖ్య అతిదులు గా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సమావేశం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ తో పాటు సభ్యులు అందరు పాల్గొని రైతుల పలు రకాల సమస్య లను చర్చించి, సానుకూలంగా తీర్మానం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ పని తీరు ను బాగుంది అని, మార్కెట్ చైర్మన్, కమిటీ సబ్యులందరికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం పర్యవరన రక్షణ కోసం చెట్లు నాటడం జరిగింది. ఈ సంవేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పిట్టాల రజిత ,తాడురీ నర్సింహా,చిన్నం శ్రీను,శేఖర్,శ్రీను నాయక్,లాలయ్య,అంజి రెడ్డి,దానయ్య ,శ్యామ్,దేవ్ సింగ్ రంగా కిష్టయ్య,ప్రశాంత్ లు పాల్గొన్నారు.





# సమాజ వికాసంలో గురువు పాత్ర ఘనం

## మునిపంపులలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**రామన్నపేట, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** మండలంలోని మునిపంపుల ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్, సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ సమాజ వికాసంలో గురువుల పాత్ర ఘన మైనదని, జ్ఞాన సముపార్జన సక్రమంగా జరిగినపుడే సమాజం సమగ్రంగా విక సితమవుతుందని, నేర్చుకున్న విద్య పదిమందికి ఉపయోగించినపుడే సార్థకత లభిస్తుందని తరగని సంపాదన విద్య ఒక్కటేనని అన్నారు. సేవాభారతి వ్యవస్థాపకులు మన్నె పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గురువుల మార్గదర్శనం పాటించినపుడే సమాజ శ్రేయస్సు బాగుంటుందని అన్నారు. అనంతరం



విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా కేక్ కట్ చేసారు. విద్యార్థులు గురువులపై పాటలు పాడి డ్యాన్స్ లు చేసారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, పారిజాత, రాకేష్, అమరయ్య, గణేష్, సలీం విద్యార్థులు పాల్గొన్నారు.



### మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌కు

# మాతృ వియోగం

## మల్లీశ్వరమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన సిద్దార్థ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాతృమూర్తి మల్లీశ్వరమ్మ మృతి చెందారు. బుధవారం తెల్లవారు జామున ఆమె చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ హుటాహుటిన షాబునగర్ కాలనీలోని భార్గవ్ నివాసానికి చేరుకున్నారు. తిరునగర్ భార్గవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లీశ్వరమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సిద్దార్థ వెంట యడవల్లి శ్రీనివాస్ రెడ్డి, మగ్దూమ్ పాషా,పెద్ది శ్రీనివాస్ గౌడ్, షోయబ్ తదితరులు ఉన్నారు.



## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన త్రినిటీ పాఠశాల విద్యార్థులు

**చౌటుప్పల్ సెప్టెంబర్ 10(జనంసాక్షి):** చౌటుప్పల్ లోని ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించినటువంటి చౌటుప్పల్ మండల స్థాయి అండర్ 14,అండర్ 17 బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో త్రినిటీ పాఠశాల విద్యార్థులు అండర్ 14 బాయ్స్ ఖో ఖో విభాగంలో ఎస్. జస్వంత్, బి చరణ్ సాయి

అండర్ 17 బాయ్స్ ఖో ఖో విభాగంలో ఎన్. మణి శ్రీకర్ అండర్ 17 బాయ్స్ వాలీబాల్ విభాగంలో ఎస్. శ్రీ హర్ష

అండర్ 14 గర్ల్స్ కబడ్డీ విభాగంలో కే. మనీషా

అండర్ 17 గర్ల్స్ ఖో ఖో విభాగంలో వి.దీక్షిత

అండర్ 17 బాయ్స్ కబడ్డీ విభాగంలో ఎస్.నరసింహారెడ్డి, కే.మనోజ్, పి.నిశాంత్

అండర్ 14 బాయ్స్ కబడ్డీ విభాగంలో కే. నరసింహ, వి. యశ్వంత్

అండర్ 14 గర్ల్స్ ఖో ఖో విభాగంలో బి.హన్సిక జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను,వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

**కోదాడ, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బుధవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ లు మాట్లాడుతూ ఖమ్మంలో ఎండి. జహీర్ అలీ, మేడ్చల్ జీడిమెట్లలో అడ్వొకేట్ బండారు సురేశ్ బాబు,ఆదిలాబాద్ జిల్లా కోర్టు మనోజ్ లపై జరిగిన దాడిని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య పునాదులపై నేరుగా దాడి చేసినట్టేనన్నారు న్యాయవాదులు అనేవారు సాధారణ పౌరుల న్యాయహక్కుల కోసం పోరాడే వారని, అలాంటి వారిపై రౌడీ మూకలు,నేర చరితులు దాడులు జరగడం అత్యంత విచారకరం అని పేర్కొన్నారు.ప్రజల న్యాయమైన హక్కుల



కోసం చట్టపరంగా పని చేసే న్యాయవాదులపై దాడులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు,రాజకీయ పార్టీలు అందరూ ఖండించాలని కోరారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే తీసుకురావాలని,న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,నాగుబండి కృష్ణమూర్తి, నయిమ్, సీనియర్ న్యాయవాదులు ఎస్.రాధాకృష్ణ మూర్తి, పాలేటి నాగేశ్వరరావు,రంగారావు,రామిరెడ్డి, రాజారాం,తమ్మినేనిహనుమంతరావు,రాజన్న,హుస్సేన్,నవీన్,చలం,కె.మురళి,గోవర్ధన్, పాషా,మీరా, రియాజ్,కొండ భీమయ్య, హేమలత,శరత్,శ్రావణ్,అవినాష్,పెద్దఅబాబ్బయ్,శిల్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కబడ్డీ విజేత కెఆర్ఆర్ కాలేజ్!

**కోదాడ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి బహుమతి సాధించింది.నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈనెల 8, 9 నిర్వహించిన అంతర్ జిల్లా కళాశాలల కబడ్డీ పోటీలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థులు మొదటి బహుమతిని సాధించారు. మొత్తం 18 జట్లు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫైనల్లో ఎన్జీ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల జట్టుపై విజయం సాధించి మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. కబడ్డీలో మొదటి



బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి, కళాశాలలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.ఫ్రాన్సిస్, అధ్యా పకుడు ఎస్. ఎం. రఫీ, కబడ్డీ కోచ్ నామా నరసిం హారావు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి..

## డిసిసిబి డైరెక్టర్.. గుడిపాటి సైదులు..

**తుంగతుర్తి, సెప్టెంబర్ 10,(జనంసాక్షి):** జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదని యువత స్వయం ఉపాధి తోనూ రాణించవచ్చని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సుంకరి లింగయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న హెల్త్ ప్లస్ రక్తపరీక్ష కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పప్పుల వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉపేందర్, కటకం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూముల సమస్యలు భూ భారతిలో వెంటనే పరిష్కరించాలి

● కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలి ●వ్యవసాయ రైతు భూముల సమస్యలను భూభారతి ద్వారా పట్టాలు కల్పించి ముఖ్యమంత్రి ఆదుకోవాలి ●గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వేలు ●నేడు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నాను విజయవంతం చేయండి ●సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాధావత్ శ్రీను డిమాండ్

**కామేపల్లి,అక్టోబర్ 10 (జనంసాక్షి):** రైతులు ఎదుర్కొంటున్న అన్ని రకాల భూముల సమస్యలను భూభారతి చట్టం ద్వారా వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి బాదవత్ శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కామేపల్లి ఊటుకూరు గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలిసి సర్వేలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాదావత్ శీను మాట్లాడుతూ భూభారతి చట్టాన్ని అమలు చేసి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఆ పోర్టల్ ఓపెన్ చేయలేదని అన్నారు. తమ తాతల ముత్తాతల కాలం నుండి అసైన్మెంట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు తక్షణమే పట్టాలు చేయాలని తద్వారా వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు మండలం పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వ్యవసాయ రైతులు ఎప్పటినుంచో మండల తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.రైతుల భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం కామేపల్లి తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ముట్టడి చేసేందుకు రైతులను సమీకరించి రైతులతో ధర్నా నిర్వహిస్తున్నామని మండలంలోని



అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లావుడియా బావ్ సింగ్, రామకృష్ణ,బాబు, కొర్ర టీక్లా హరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన డిఆర్డిఓ విద్యాచందన

**మణుగూరు, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలలో ఆదాయ వనరులను పెంచుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మెరుగు విద్యా చందన అన్నారు. మొదట మున్సిపాలిటీ పరిధిలోని ఐకెపి సంఘ కార్యాలయంలో ఎస్ హెచ్ జి మహిళా సభ్యులకు అందజేసే యూనిఫాం (చీరల) లను పరిశీలించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలైనా తోగ్గూడెం లో సర్క్యులేటరీ ఆక్వా సిస్టమ్, కొర మీను చేపల పెంపకం కేంద్రాన్ని ,కూనవరం గ్రామంలో సాగు చేస్తున్న మోరింగా (మునగ) తోటలను ,రామానుజవరం గ్రామంలో నిర్మించిన పశువుల కొట్టాలను పరిశీలించారు.అనంతరం ఐకెపి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమాల అమలుపై ఏపిఎం ఏపీవో ఎంపీవో లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా





సంబంధిత అధికారులు పనితీరు నివేదికలను సమర్పించారు.ఫీల్డ్ లెవెల్ స్టాఫ్ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలోఎంపిడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ టి ప్రసాదరావు,ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఏపిఎ, ఏపిఎం, ఎంపీఓ, ఐకెపి, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత పాయందే

o మండలానికి 15 కోట్ల రోడ్ల మంజూరు చేశారు o కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం

**పినపాక, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం బయ్యారం క్రాస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని తెలిపారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సుమారు ?125 కోట్లు నిధులు మంజూరు చేయించారని ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా 4500 ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించడం జరిగిందని, గిరిజన గ్రామాల్లో మట్టి రోడ్ల సమస్యను తొలగించ డానికి సిసి రోడ్లు, బీటీ రోడ్లు ఏర్పాటు చేయడం ఆయన కృషిలో భాగమని వివరించారు.విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ కొత్త పాఠశాల భవనాలు నిర్మించడం, పాత పాఠశాలలకు మరమ్మత్తులు చేయించడం ద్వారా



విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం అవుతోందని రామనాథం అన్నారు. “కార్యకర్తలు అన్న అంటే , మీకు నేనున్నానంటూ ఎప్పుడూ భరోసా ఇస్తూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రతి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ పథకాలు అందేలా చేసే నాయకుడని మా ఎమ్మెల్యే ప్రత్యేకత” అని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలకు ముందే భయాందోళనలకు గురవుతున్నారని మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మదర్ సాహెబ్, కొండేరు సంపత్, పాయం అప్పారావు, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం ను వెంటనే ఆపాలి

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)** భువనగిరి పట్టణం లోని 13 వార్డ్ లో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే ఆపాలని కాలని ప్రజలు



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా పట్టణ సీఐ కి ఆదేశాలు జారీ చేసారు.వెంటనే పనులు ఆపాలి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే కి వార్డు పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కారమయ్యేవరకు పోరాటం

o ఆర్టీసీ డీఎం మొండి వైఖరి వీడాలి

o కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం

o ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కరువు

o రావులపల్లి రవి

**భద్రాచలం సెప్టెంబర్ 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. గత మూడు రోజులుగా భద్రాచలం డిపో ఆర్టీసీ టీం డ్రైవర్లు చేస్తున్న నిరసనకు బుధవారం సిపిఐ ప్రతినిధి బృందం సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన ఆర్టీసీ డిఎం తిరుపతితో సిపిఐ పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్, నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్ వి ఎస్ నాయుడు, వంక మహేష్ తదితరులతో కలిసి సుమారు గంటపాటు చర్చలు జరిపారు. కార్మికుల డిమాండ్లు సరైనవే అని, డిఎంగా మీరు విధులు చేపట్టిన నాటి నుండి చేసిన సంస్కరణలను తిరిగి మీరే మార్పు చేయాలని కోరినప్పటికీ డిఎం తిరుపతి మొండి వైఖరి ప్రదర్శించడం తో చర్చలు విఫలమయ్యాయి. అనంతరం రవి కుమార్ కార్మికులతో మాట్లాడుతూ డి ఎం తీరు కార్మికులకు మేలు చేసేలా లేదని, మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. రీజియన్ పరిధిలో ఎక్కడా లేని విధంగా పని భారం భద్రాచలం డిపో లోనే ఉందని, దీనిలో మార్పులు చేసి కార్మికులకు మేలు చేయాలని కోరినప్పటికీ, చూస్తామంటూ మాట దాట వేస్తున్నారని మండిపడ్డారు. పని భారంతో కార్మికులు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు అనారోగ్యాల పాలవుతూ విధులు నిర్వహించలేకపోతున్నారని చెప్పారు. ఇలాంటి క్రమంలో కార్మికుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవలసిన యాజమాన్యం కార్మికుల ప్రాణాలను హరించే నిబంధనలు తీసుకురావడం, ఆ నిబంధనల ప్రకారమే పనిచేయాలని ఆదేశించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పై అధికారుల మెప్పు కోసమే డిఎం కార్మికులపై పని భారాన్ని పెడుతూ అధిక లాభాలు గడిస్తున్నట్టు చెప్పుకుంటున్నారని, లాభాల సంగతి పక్కన



పెడితే ఒత్తిడిలో విధులు నిర్వహించే కార్మికుల మూలంగా ప్రయాణికులకు రక్షణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో శ్రమదోపిడికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగాయని, కార్మిక శక్తి ముందు ఏ శక్తి నిలవదని చెప్పారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తనతో చెప్పారని, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హైదరాబాదు నుండి రాగానే మరోసారి చర్చిస్తారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు కార్మికులు పోరాట%శీ% ఆపొద్దని, మీ న్యాయమైన పోరాటానికి సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండబాబు, సీతారామరాజు, చాడ శోభన్, నారపొంగు యేసు తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి

## ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను అనుమతించవద్దు




**టేకులపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** వెల్ఫేర్ బోర్డు నిధులు బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని సిఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ %డ%అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ జినక బాబు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,సిఐటియు డివిజన్ కన్వీనర్ ఎస్ ఏ నబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం సిఐటియు అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిందన్నారు. పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా ప్రభుత్వాలు నిధులు దారి మళ్లిస్తున్నాయని విమర్శించారు. సంక్షేమ బోర్డులో ప్రైవేటు బీమా కంపెనీలను అనుమతించవద్దని డిమాండ్ చేశారు. సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు పెరగడం వల్ల పేద ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. బిల్డింగ్ వర్కర్లకు ఐదులక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్షేమబోర్డు ఎత్తివేయాలని కేంద్రప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు విమర్శించారు. సంక్షేమ బోర్డు రక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు గా జినక బాబు, అధ్యక్షులు గా బానోత్ లచ్చిరాం, కార్యదర్శి గా బి.సురేష్, కోశాధికారి ఎం.శోభన్, ఉపాధ్యక్షులు నామ, రమేష్, సహాయ కార్యదర్శులు మాడె రామారావు,బి.వీరులతో పాటు కమిటీ సభ్యులు గా సతీష్,గణేష్,రాజు,నాన్ చారి,సతీష్,సేరి, వెంకటేష్, రమేష్ ,మోహన్,రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రని తెలిపారు.

# పంటలపై డ్రోన్ ద్వారా పిచికారి ఎంతో మేలు

## జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు





**టేకులపల్లి, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** వరి, వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి, కూరగాయల పంటలపై నానో యూరియా, పురుగు మందులను డ్రోన్ ద్వారా పిచికారి చేయడం రైతులకు ఎంతో మేలని, కూలీల ఖర్చు తగ్గడమే కాకుండా పురుగు మందులు వాసన పీల్చడం గాని, శరీరం మీద పడడం గానీ, కళ్ళల్లో పడడం గాని జరగదని జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు, డి పి డి జె సరిత అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని టేకులపల్లి లో లాకావత్ భీముడు మునగ పంట సాగును, అదేవిధంగా శంభుని గూడెం గ్రామానికి చెందిన రామిశెట్టి భాస్కర్ అనే రైతు వరి పొలంలో డ్రోన్ ద్వారా నానో యూరియా, పురుగు మందులను పిచికారి చేసే విధానాన్ని పరిశీలించారు. రైతులు మునగ పంట ద్వారా ఆకులు, ములక్కాయలు అమ్ముకోవడం ద్వారా లాభం పొందవచ్చని సూచించారు. అంతే కాకుండా తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందవచ్చునని, దీంతో రైతులు నష్టపోకుండా జరుగుతుందన్నారు. డ్రోన్ ద్వారా ఎకరానికి 300 రూపాయలతో నానో యూరియా కానీ పురుగు మందుతో కానీ పిచికారీ చేయడం వలన కూలీల ఖర్చు తగ్గించు కోవచ్చు, నానో యూరియా తుంపర్లు సమంగా పంట పై పిచికారీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధి, కారిని నీరుడు అన్నపూర్ణ,ఏఈఓ లు శ్రావణి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణకు ఘన సన్మానం



**పెనుబల్లి, సెప్టెంబర్ 10(జనంసాక్షి)** పెనుబల్లి మండలం వివిఎం బంజర్ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణను బుధవారం పాఠశాలలోఘనంగా సన్మానించారు, ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు బహుమతి అందుకున్న ఎస్. సత్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి బహుమతులు పాఠశాల చరిత్రలో చాలా అరుదుగా లభిస్తాయి అనిఅన్నారు, ప్రధానోపాధ్యాయులు యొక్క పట్టుదల, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల ఐక్యత వలననే ఈ విజయాన్ని సాధించగలిగారని,ఆయన నాయకత్వం పాఠశాల అభివృద్ధికి ప్రేరణ అని పేర్కొన్నారు, ఈసారి మన పాఠశాల నుండి రావడం మనందరికీ గర్వకారణమని అన్నారు, విద్యార్థుల శిక్షణ, ప్రగతి, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలు అన్నీ ప్రధానోపాధ్యాయుల దూరదృష్టి, కృషి ఫలితమేనని అన్నారు, జిల్లా స్థాయి బహుమతి రావడం పాఠశాలకే గౌరవకరంఅని అన్నారు, ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తన భావాలను వ్యక్తపరుస్తూ ఈ బహుమతి నా వ్యక్తిగత విజయం కాదని,ఉపాధ్యాయ సిబ్బంది అంకితభావం, విద్యార్థుల కృషి, గ్రామస్థుల సహకారం వల్లే సాధ్యమైందనిఅన్నారు, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు మా తండ్రి వంటి వారిని సంబోధించి తమ కృతజ్ఞతలు తెలిపారు.



# గోడ పత్రిక ఆవిష్కరణ

**చంద్రుగొండ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ముస్లిం ఐక్య వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 20న భక్త రామదాసు కళాక్షేత్రంలో "ప్రవక్త ముహమ్మద్ స.అ.సం. జీవిత సందేశం మానవాళికి" అనే సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో చంద్రుగొండలోని జామా మస్జీద్ జదీద్ ఆవరణలో సంఘం బాధ్యులు నాగుల మీరా, షేక్ రబ్బానీ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రవక్త ఆదర్శవంతమైన జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన జీవితం గురించి తెలుసుకోవాలనుకునే వారికి ఇలాంటి సభలు సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై, ప్రవక్త సందేశాన్ని గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్ పాషా, అన్వర్ మూర్తుజా, షకీల్ రషీద్, అస్గర్, మౌలాలి, మస్తాన్ సాహెబ్, అలీమ్ బాబా, ఆబిద్ హుస్సేన్ అఫ్రిద్, ఆశిష్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఎస్ఐగా ఎన్. వీరేందర్ నియామకం



**కామేపల్లి,సెప్టెంబర్10 (జనంసాక్షి):** కామేపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్. వీరేందర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన ఎస్సై బి సాయికుమార్ ఖమ్మం కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సత్తుపల్లిలో పనిచేస్తున్న ఎన్.వీరేందర్ ను నియమిస్తూ జిల్లా పోలీస్ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతన ఎస్సై రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారని విశ్వసనీయ సమాచారం తెలిసింది.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కిన్నెరసాని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని స్థానిక పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. అదనపు ఎస్సై నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని బుద్దగూడెం గ్రామశివారులోని కిన్నెరసాని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లోడు చేసుకుని వస్తున్న లారీ (టీఎస్36టీ4438)ని అదనపు ఎస్ ఐ నాగభిక్షం పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక లారీని స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



తుంగతుర్తి భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన బహుజన బతుకమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు ఉన్నారు. బుధవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పైన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం హాయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ ఆదుకుంటాం

## ఏపీ సి ఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు







**కామేపల్లి,సెప్టెంబర్10(జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో బుధవారం జరిగిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకి ఇండ్ల నిర్మాణంకు ముగ్గులు పొయ్యటం శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అర్హులు ఉన్నవారికి అందరికీ మంజూరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ సౌమ్య. పంచాయతీ కార్యదర్శి శంకర్. జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ చౌదరి కొండయిగూడెం ఏపీ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంబడిపూడి శ్రీనివాసరావు బత్తుల ఉపేందర్ కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల వేణు మహిళ అధ్యక్షురాలు దారావత్ అనురాధ సీనియర్ నాయకులు తోటకూరి భద్రయ్య దారావత్ శంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు చల్ల హరి అయితనబోయిన నాగేశ్వరరావు ఇందిరమ్మ ఇల్ల లబ్దిదారులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.



# కోమట్లగూడెంలో సొసైటీ సేల్ పాయింట్ ప్రారంభం

**కారేపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కోమట్లగూడెం గ్రామంలో సేల్ పాయింట్ ప్రారంభించారు. రైతులను యూరియా ఇబ్బందులు తొలగించటానికి కోమట్లగూడెంలో సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. సేల్ పాయింట్‌ను సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపీ, ఏవో బీ.అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు కోమట్లగూడెం ఎరువుల విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా డిమాండ్‌ను అధికమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. సింగరేణి మండలంలో మరిన్ని సేల్ పాయింట్ల ఏర్పాటుకు ప్రతిపాధించించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, సీఈవో బల్లు హనుమంతరావు, రైతులు కల్తి రాంప్రసాద్, ఈజ్మీర ఈర్యా తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ క్రైమ్ బాధితులుగా మారవద్దు

## ఏకలవ్య లో ఫోక్స్ పై అవగాహన సదస్సు

**కారేపల్లి, సెప్టెంబర్10(జనంసాక్షి) :** రేలకాయలపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) లో బుధవారం సైబర్ నేరాలు, బాలల రక్షణ, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి , ఎస్ఐ బైరు గోపీ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు సైబర్ క్రైమ్స్ బాధితులుగా మారకూడదని, సైబర్ బుల్లీయింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిన మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ హరీష్ కుమార్, ఉపాధ్యాయులు రాజిత్ కుమార్, సౌరభ్, సెంథిల్ నాథన్, భాగ్యశ్రీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు రహదారి మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) నిరసన



**కారేపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** ఖమ్మం-ఇల్లందు ప్రధాన రహదారిలోని గాంధీనగర్ గేటు, కొమ్ముగూడెం సమీపంలో మోకాళ్ల లోతు గుంతలు పడి రాకపోకలకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రహదారిని వెంటనే మరమ్మత్తులుచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డుపై ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ వివిధ ట్యాక్స్‌ల పేరుతో వాహనదారుల నుండి పన్నులు వసూళ్లు చేస్తున్న ప్రభుత్వం పేదలు వినియోగించే రహదారుల మరమ్మతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం ప్రధాన రహదారికి నిధులు ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. ఫ్యూచర్ సిటీ, ఓఆర్ఆర్, ట్రిబుల్ ఆర్ పేర్లతో కొత్త రహదారులు నిర్మిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి, గుంతలు పడ్డ రహదారులకు మరమ్మతులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం ఈ రహదారులపై తిరుగుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యను గమనించకపోవడం విచారకరమన్నారు. రోడ్డు సమస్యను ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మించాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉదఅతమైన పోరాటాలు చేస్తామని నరేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు కేశగాని ఉపేందర్, కేశగాని రామ్మూర్తి, ఈసాల పగడయ్య, ఎజు రత్నం, రాగూరి రమేష్, ఎండి ఇస్మాయిల్, కే.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

## గాంధీనగర్‌లో ఐలమ్మ వర్ధంతి



**కారేపల్లి, సెప్టెంబర్10(జనంసాక్షి):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ(చిట్యాల ఐలమ్మ) తెగువ,స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. బుధవారం గాంధీనగర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశంలో భూసంస్కరణలు అనే అంశం తెరపైకి తీసుకవచ్చిందన్నారు. పాలకులకు ఇష్టం లేకున్నా భూములు పంచాల్సి వచ్చిందన్నారు. ఐలమ్మ సూర్పితో ప్రజాపోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, ముండ్ల ఏకాంబరం, సీనియర్ నాయకులు కేసగాని రామ్మూర్తి, ఎజ్జు రత్నం, రాకూరి రమేష్, కే.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని మౌలిక సమస్యలు పరిష్కరించాలి

## సి పి ఐ (ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** పట్టణంలో నెలకొన్న ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. వారం రోజులుగా పట్టణంలో పలు సమస్యలపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. అనంతరం బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి మోమరాండం అందించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీలో మున్సిపాలిటీ స్థలం అపరిశుభ్రతతో బురదమయంగా ఉందన్నారు. వెంటనే దానిని బాగు చేసి పల్లె ప్రకృతి వనంగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణంలో అనేక వార్డులలో మురుగు కాల్వలు లేక వర్షం వస్తే నడిచేందుకు వీలు లేకుండా, ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. 14 వ వార్డులో తాగునీరు సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు. ట్యాంక్ బండ్ గా మారుస్తామన్న ఊర చెరువు నిండా ఊరి మురికి నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. సబ్ జైలు నుండి వెలువడే మురుగు నీరుతో ఆప్రాంత ప్రజలు దుర్గందం తట్టుకోలేక ఇండ్ల నుండి బయటకు రాలేక పోతున్నారని, మురుగు నీటిని సరాసరి పైపుల ద్వారా సరాసరి మెయిన్ డ్రైనేజ్ లోకి వదలాలని సూచించారు. అనేక వార్డులలో వీధిలైట్లు వెలగట్లేదని రాత్రి వేళలో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వెలగని వీధిలైట్లు మొత్తం వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నం వీరమల్లు, నకినబోయిన శంభయ్య, రేపాకుల వీరస్వామి, శీలం సాంబయ్య, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, చింతకాయల మల్లయ్య, మీసాల వీరబాబు, ముసిని శంభయ్య, పంగా వెంకటి, దుగ్గి వేణు, ఇంటి తిరపయ్య, ఇందిరాల నరేష్, వట్టికూటి నాగేశ్వరరావు, నకినబోయిన శంకర్, పంగా కృష్ణ, చింతకాయల నాగరాజు, చింతకాయల అలివేలు, గోవిందు, వెంకన్న, తురక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లోహిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు



**కారేపల్లి, సెప్టెంబర్10 (జనంసాక్షి) :** కారేపల్లి మండలం వెంకట్యాతండాలో బుధవారం లోహిత శ్రీ పౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దొంగతనాలు, గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత కోసం లోహిత శ్రీ ఫౌండేషన్ వెంకట్యాతండా లో రూ.20వేల ఖర్చుతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బానోత్ బాలు నాయక్ అన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఆసంఘటిత కార్యక్రమాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు పై ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బాలునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య రామ్ సింగ్, బానోత్ సెట్రామ్, భుక్య బావుసింగ్, గుగులోత్ బాలాజీ, భూక్య బిచ్చు, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ శివ, బానోత్ ఇంద్రజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారిణి వీర వనిత చాకలి ఐలమ్మ

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



కల్లూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ 4వ వర్ధంతి, బుధవారం రజక, పలు సంఘాల ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రం వీఎం బంజర్ ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించిచారు,



హుజూర్ నగర్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన పంటను కాపాడుకునేందుకు ఐలమ్మ చేసిన పోరాటం నేటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమని సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మిర్యాలగూడలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సేవలు రాష్ట్ర ప్రజలకు స్ఫూర్తిదాయకం, చిరస్మరణీయమని బీఆర్ఎస్ యువనేత నల్లమో,తు సిద్దార్థ తెలిపారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా హనుమాన్ పేటలోని ఐలమ్మ విగ్రహానికి టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, రజక సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక, తాళ్లగొమ్మూరు గ్రామాల్లో వీరవనిత, ఉద్యమనాయకురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని రజక, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



చౌటుప్పల్ లోభూమి కోసం,భుక్తి కోసం, దోపిడి నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గీర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం దండు మల్కాపురం గ్రామం లో వీరణారీ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.



తుంగతుర్తిలో తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ అని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు .



మిర్యాలగూడలో

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు



మధిరలో వీర తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చేబ్రోలు ఐలమ్మ (చాకలి ఐలమ్మ ) స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్బంగా మధిరలోని ఐలమ్మ విగ్రహం దగ్గర సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పూలమాల వేసి నివాళులర్పించారు .



కోదాడలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధైర్యసహసాలకు, ప్రజాస్వామ్య పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రజక సహకార సంఘం, వివిధ కుల సంఘాలు, ఆయా పార్టీల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జనంసాక్షి , కొండమల్లేపల్లి.